
# మమత

మందరపు ఉమాలక్ష్మి

అనసూయ మనసు వలలో పడ్డ చేపపిల్లలాగ గిలగిలా కొట్టుకుంటోంది. రాత్రినుండి ఆమె ఆ విషయం గురించి ఆలోచిస్తూ నిద్రకి దూరం అయ్యింది.



అసలు తన కీ సంగతి యిన్నాళ్ళవరకు అతి రహస్యంగా దాచారు ఎందుకో! తెలిస్తే తను వాళ్ళని ఏమన్నా అంటుందనా! అయినా కాటికి కాళ్ళు చాపుకునే ఈ వయసులో తను ఎవరిని శాసించగలదు? ఎవరిమీద అధికారం చలాయించగలదు? అడ్డాలనాడే బిడ్డలు గానీ, గడ్డాలొచ్చాక బిడ్డలా అని ఊరికే అన్నారా! తన మాట యీ యింట్లో ఏం చెల్లుతుంది? నిన్నటి రాత్రి అయినా తనకీ సంగతి తెలియకపోను. చిన్న కోడలు సుజాత నోరు జారి తనతో ఆ సంగతి చెప్పేసింది.

తను, ఆయన, పిల్లల్ని ఎంత అపురూపంగా పెంచారు? ఏనాడూ వాళ్ళని ఆయన ఒక్క మాట అని ఎరుగరు. అటువంటి కన్నతండ్రిని వీళ్ళు అప్పుడే ఎలా మర్చిపోగలిగారో! ఆయన పోయి ఐదు సంవత్సరాలు కాలేదు. అప్పుడే వీళ్ళు యింతపనిచేసారు. ఆలోచిస్తున్న ఆమె కళ్ళల్లోంచి కన్నీళ్ళు జారి దిండులోకి యింకిపోతున్నాయి.

"అత్తయ్యా! ఇంకా పడుకునే వున్నారా! అప్పుడే ఏడు కావస్తోంది. లేచి ముఖం కడుక్కొని కాస్త కాఫీ త్రాగండి" అంటూ వచ్చింది పెద్ద కోడలు సంధ్య.

'అబ్బ! ఎంత నంగనాచిలా మాట్లాడుతోంది. అసలే చంటిపిల్లాడి తల్లి. ఏమన్నా అంటే ఏడుచుకుంటుందని తను వూరుకుంటోంది గానీ, లేకపోతే నాలుగూ అడిగేసి దులిపెయ్యలేదూ' మనసులో అక్కసుగా అనుకుంది అనసూయ.

"ఏమిటత్తయ్యా ఆలోచిస్తున్నారు? ఈ రోజు మీ మనవడికి బారసాల. అప్పుడే పెరట్లో వంటలు అవుతున్నాయి. మీ రింకా యిలా పడుకుంటే ఎలా చెప్పండి? మీకు ఒంట్లో బాగులేక పడుకున్నారేమోనని మీ అబ్బాయిగారు ఒకటే కంగారుపడిపోతున్నారు" అంది సంధ్య.

"నా కేం బాగానే వున్నాను" అంది అనసూయ పెడసరంగా.

ఇంతలో చంటిపిల్లాడి ఏడుపు వినిపించడంతో "అత్తయ్యా! బాబు ఏడుస్తున్నాడు. మీరు త్వరగా స్నానం చేసి రండి. ఇంతట్లోకి టిఫిన్ తయారైపోతుంది" అని అక్కడనుండి లేచింది సంధ్య.

ఇంతలో చిన్న కోడలు వచ్చి "అత్తయ్యా! బాత్‌రూమ్‌లో నీళ్ళు పెట్టేసాను. త్వరగా స్నానానికి రండి" అంది.

ఇక తప్పదన్నట్లు తను లేచి స్నానానికి వెళ్ళింది.

స్నానంచేసి కోడలు అందించిన కాఫీ త్రాగి, మళ్ళీ తన గదిలోకి వెళ్ళిపోయింది.

"అమ్మా సుజాతా! నాకీరోజు ఒంట్లో బాగులేదు. నన్ను కాస్సేపు స్థిమితంగా పడుకోనివ్వండి" అని తన గదిలోకి వెళ్ళి తలుపేసుకొని, మంచంమీద మేను వాల్చింది.

ఆలోచనలు ఆమె మనసులో జోరీగల్లాగ ముగసాగాయి.

ఆయన పోయాక, పెద్దాడు ఉద్యోగం కోసం ఎంత బాధపడ్డాడు. మున్సిపల్ స్కూల్లో మాష్టరు

శరవేగంతో కథ నడిపే శాతవాహన....మనోహరమైనసన్ని

ఉద్యోగానికి ఇంటర్వ్యూకి వెళ్ళేడు. ఆ ఉద్యోగానికి ముప్పైవేలు లంచం కడితే ఉద్యోగం వస్తుందని, లేకపోతే రాదని వాడు ముఖం వ్రేలాడేసుకుని చెప్పినప్పుడు, తన ఒంటిమీదున్న బంగారం అమ్మి ఆ డబ్బు కట్టింది. అలా వాడి ఉద్యోగం వచ్చింది.

చిన్నవాడి పరీక్ష ఫీజులకి, ఉద్యోగ ప్రయత్నాలకీ తన దగ్గరున్న కొద్దిపాటి డబ్బు కరిగిపోయింది. గుండెలమీద కుంపటిలా ఎదిగి కూర్చున్న కూతురు జ్యోతికి పెళ్ళి చెయ్యలేదేమోనని తను బెంగపడింది. అందుకే పెద్దాడికి కాస్త కట్నం తీసుకుంది. ఆ కట్నం డబ్బుతో, రెండు పెళ్ళిళ్ళు జరిపించేసింది. కానీ అల్లుడికి లాంఛనాలు, ఆడపడుచుల కట్నాలు యిచ్చుకోలేకపోయింది. వాటికి అయ్యే అయిదు వేలూ తర్వాత యిస్తామని వాళ్ళని ఒప్పించి కూతురిని అత్తవారింటికి పంపింది

చిన్నకొడుకు సాగర్‌కి వచ్చే కట్నంతో, అల్లుడి కోరికలన్నీ తీర్చెయ్యవచ్చుని ఆశపడింది. కానీ వాడు కానీ కట్నం తీసుకోకుండా ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు. ఆ పిల్ల తండ్రే సాగర్‌కి ఉద్యోగం యిప్పించాడు.

సాగర్ పెళ్ళి జరిగిన మూడు నెలలకే, జ్యోతి పుట్టింటికి వచ్చేసింది. అల్లుడు తనకి రావలసిన కట్నం, లాంఛనాలు తెస్తేగానీ గడప త్రొక్కవద్దని పుట్టింటికి పంపేసాడు.

దాంతో అప్పుడు తనకి దిక్కుతోచలేదు. "చెల్లిలిని తిరిగి అత్తవారింటికి పంపండిరా! దాని కాపురం నిలబెట్టండి" అని తను ప్రకాష్‌తోను, సాగర్‌తోను చెప్పింది.

"అమ్మా! మాకు ఉద్యోగాలు వచ్చి ఎన్నాళ్ళో కాలేదు. అప్పుడే అప్పులు ఎక్కడ దొరుకుతాయి? చెల్లాయిని కొన్నాళ్ళు ఓపికపట్టమను" అన్నాడు ప్రకాష్.

"ఔనమ్మా! ఇంకా మేం ఆ ఉద్యోగాల్లో సరిగ్గా నిలద్రొక్కుకోలేదు. ఎలాగో ఆలోచించి చెల్లాయిని అత్త వారింటికి పంపే ఏర్పాటు చెయ్యాలి. అమ్మా! నేనొక మాట చెప్తాను వింటావా?" అన్నాడు సాగర్.

"ఏమిటో చెప్పరా!" అంది తను నిర్లిప్తంగా.

"అమ్మా! మనకి అర్జంటుగా వేలకి వేలు కావాలంటే ఎవ్వరూ యివ్వరు. మన యిల్లు తాకట్టుపెడితే బాగుంటుంది" అన్నాడు సాగర్.

"సాగర్ వద్దురా! అంతపని చెయొద్దురా! ఈ యిల్లు మీ నాన్నగారి గుర్తుగా వుంటుంది. దీంట్లో పరాయివాళ్ళు కాపురం చేస్తే నేను భరించలేను" అంది తను ఖచ్చితంగా.

"అమ్మా! నువ్వు అలా అంటే ఎలా? ఆ తర్వాత మళ్ళీ మన యిల్లు మనం విడిపించుకుంటాంగా? ముందు చెల్లెలి కాపురం ముఖ్యం" అన్నాడు ప్రకాష్.

అయినా తను వాళ్ళ మాట వినలేదు. జ్యోతి తన కళ్ళెదుట కన్నీళ్ళతో తిరుగుతుంటే భరించలేకపోయేది. జ్యోతి వచ్చి అప్పుడే మూడు నెలలు గడిచిపోయాయి. అల్లుడి దగ్గర నుండి ఉత్తరాలు కూడా రావడం మానేసాయి. ఆ తర్వాత అల్లుడి తరుపు బంధు వొకాయన చెప్పాడు. జ్యోతికి ఎడాకు లివ్వడానికి జ్యోతి భర్త నిర్ణయించుకున్నట్లు, జ్యోతి మావగారు శ్రీకాంత్‌కి మరొక సంబంధం చూస్తున్నట్లు తెలిసింది. ఈ సంగతి తెలియగానే యిక తన కేమీ తోచలేదు.

అప్పుడు మళ్ళీ ప్రకాష్‌తోను, సాగర్‌తోను ఆలోచించింది.

"అమ్మా! యిక ఉపేక్షించి లాభంలేదు. మనం దాన్ని యింట్లోనే వుంచుకుంటే, దాని కాపురం నాశనం అవుతుంది. ఈ యిల్లు తాకట్టుపెట్టి, ఆ డబ్బు వాళ్ళ ముఖాన పారేస్తే సరి" అన్నాడు ప్రకాష్.

"ఔనమ్మా! చెల్లాయి బ్రతుకుకన్నా మనకా యిల్లు ఎక్కువ కాదు" అన్నాడు సాగర్ తేలికగా.

కన్న ప్రేమ ముందు తనకి యింటిమీదున్న మమకారం గడ్డిపోచలా కొట్టుకుపోయింది.

"ఒరేయ్! మీరు చెప్పినట్లే వింటాను. కానీ ఎప్పుడూ ఈ యిల్లు అమ్మడానికి ప్రయత్నం చెయ్యకండి".

"అలాగేనమ్మా" అన్నారు యిద్దరూ ముక్తకంఠంతో.

అలా తను ఆ యిల్లు వదిలేసి, కొడుకులు, కోడళ్ళతో అద్దె యింట్లోకి అడుగు పెట్టింది.

* * *

ఆ యింట్లోకి వచ్చిన నెల రోజులకే సాగర్‌కి ఆ



వేశ కల్పన చేసే మన్నెం శారద... అడుగడుగున సంభ్రమాశ్చ

ఊరు నుండి ట్రాన్స్ఫర్ అయిపోవడంతో, సుజాతను తీసుకొని వేరే వెళ్ళిపోయాడు. తను మాత్రం ప్రకాష్ దగ్గరే వుండిపోయింది.

ఇల్లు తాకట్టుపెట్టి జ్యోతిని అత్తవారింటికి పంపారు. ఆ తర్వాత సంవత్సరం తిరగకముందే, తను జబ్బుపడడంతో, తనగురించి ప్రకాష్, సంధ్యా చాలా తాపత్రయపడ్డారు. సుజాతను తీసుకొని వచ్చాడు సాగర్ తనకి సేవలు చెయ్యడానికి.

తనంత అదృష్టవంతురాలు ఎవరూ వుండరని, తన కొడుకులు, కోడళ్ళు రత్నాల లాంటివాళ్ళని సంబరపడింది. తను మళ్ళీ లేచి తిరగడానికి చాన్నాళ్ళు పట్టింది. తన జబ్బు గురించి, డబ్బు మంచినీళ్ళలా ఖర్చుపెట్టారు. ఆపరేషన్ అయితేగాని, కడుపు నొప్పి తగ్గదని, లేకపోతే అది కేన్సర్‌లోకి దించవచ్చుని డాక్టర్లు చెప్పడంతో ప్రకాష్, సాగర్ యిద్దరూ చాలా బెంగపడిపోయారు.

వాళ్ళిద్దరూ అప్పుడు ఏం చేసారో ఏమో తన ఆపరేషన్ కోసం డబ్బు తీసుకువచ్చారు. తనకి ఆపరేషన్ జరిగేక, తిరిగి మామూలు మనిషి అయ్యింది.

ఇంతలో సంధ్యకి కొడుకు పుట్టాడు. కొడుక్కి అక్కడ బారసాల చెయ్యడం యిష్టంలేక సంధ్యని తీసుకువచ్చేసాడు ప్రకాష్.

తనకి కాస్త ఆరోగ్యం కుదుటపడ్డాక, చంటిపిల్లాడికి నెల లోపున బారసాల నిర్ణయించాడు ప్రకాష్.

"ప్రకాష్! ఈ యింటికి వారసుడు పుట్టాడు. వాడికి మన స్వంత యింట్లోనే బారసాల చేసుకుందాం. త్వరగా ఆ యిల్లు విడిపించరా" అనేది తను.

"అమ్మా! ఇప్పుడు ఆ యిల్లు విడిపించడం అవదు. అంతవరకు బారసాల చెయ్యకపోతే నీ మనవడు పేరు లేకుండా పెరిగిపోతాడు" అనేవాడు వేళాకోళంగా.

ఆ తర్వాతే నిన్నటి రాత్రి సుజాత చెప్పింది. "అత్తయ్యా! మీ రెందు కంత బాధపడతారు? ఆ యిల్లు ఏనాడో అమ్మేసారు" అని.

"ఆఁ! అమ్మేసారా!" అంది తను ఆశ్చర్యంగా.

"ఔనత్తయ్యా! మీరు జబ్బుపడ్డప్పుడు సమయానికి డబ్బు దొరకకపోతే ఆ యిల్లు అమ్మేసి మిమ్మల్ని దక్కించుకున్నారు" అంది సుజాత.

"మీకు ఆ యిల్లు గురించి ఏం తెలుసు? మీ మామయ్యగారు మొట్టమొదట సంసారం పెట్టిందీ ఆ యింట్లోనే! మీ భర్తలు పుట్టింది, పెరిగిందీ ఆ యింట్లోనే! చివరకు మీ మావయ్యగారు ఆ యింట్లోనే కాలధర్మంచేసారు. నా ప్రాణం కూడా ఆ యింట్లోనే పోవాలని ఎంతో ఆశపడ్డాను. ఇప్పుడు.... ఇప్పుడు... ఆ యిల్లు అమ్మి నన్ను బ్రతికించారు. అంతకన్నా ఆ యింట్లోనే నన్ను సమాధిచేస్తే ఆనందించేదాన్ని" అంది తను జీరబోయిన గొంతుతో.

"అత్తయ్యా! మిమ్మల్ని బ్రతికించుకోవా లన్న ఆరాటంతో ఆయన అలా చేసారుగాని, మిమ్మల్ని చంపుకోవడానికి కాదు. అయినా పరిస్థితులు బాగుంటే మీ అబ్బాయిలే మరొక యిల్లు కట్టిస్తారు. ఎప్పుడో చచ్చిపోయిన మనిషి సంపాదించిన యిల్లు గురించి, బ్రతికున్న మిమ్మల్ని చంపుకోవడం యిష్టంలేక అలా చేసారు. ఇందులో వాళ్ళు చేసిన తప్పేంటి?" అంది సుజాత కోపంగా.

ఇంక తను వాళ్ళతో వాదించి లాభంలేదని వూరుకుండిపోయింది. కొడుకు లిద్దరూ తనకు తెలియకుండా యిల్లు అమ్ముతారని తను కలలో కూడా ఊహించలేదు. అసలు వాళ్ళు తన జబ్బు వంకతో యిల్లు అమ్మేసి, డబ్బు పంపకాలు చేసుకొని వుంటారు. అందుకే కోడళ్ళిద్దరూ అంత వగలుకురిపిస్తున్నారు' అనుకుంది మనసులో కసిగా.

కోపం, నిస్సహాయత అన్నీ కలగాపులగంగా ఆమె మనసుని కలచివెయ్యడంతో నలుగురిలో తిరగలేక గదిలో ఒంటరిగా కూర్చుంది.

ఆమె ఆలోచనలు భంగం చేస్తున్నట్లుగా ఎవరో తలుపు తట్టారు. వికలమైన మనసుతో వెళ్ళి తలుపు తీసింది.

ఎదురుగా ఆమె అన్నయ్య చంద్రశేఖరం కనిపించడంతో, ఆమె మనసులో దుఃఖం లావా లాగ పొంగింది.

కన్నీళ్ళు పైటకొంగుతో తుడుచుకొని "రా! అన్నయ్యా!" అంది జీరబోయిన గొంతుతో.

"ఏమిటమ్మా యిది చిన్నపిల్లలా! ఇంకా నువ్వు కొడుకులమీద, కోడళ్ళమీద అలగడం ఏం బాగులేదు. అక్కడ బారసాల జరుపుకుంటుంటే యిక్కడ నువ్వు ఒంటరిగా కూర్చుంటే ఏం బాగుంటుంది చెప్పు?" అన్నాడు ఆ గదిలో వున్న కుర్చీమీద కూర్చుంటూ.

"వాళ్ళు చేసిన పని ఏంటే. నువ్వు కూడా

## దిలీప్‌పై మోజు

ముసలి హీరోల వల్లే చిత్రాలు ఫ్లాప్ అవుతున్నాయని, వారికి స్వస్తి చెప్పాలని హిందీ చిత్ర పరిశ్రమలోని ప్రతివారి నోటా వినబడుతున్నప్పటికీ గతంలో అగ్రనటులు సంపాదించిన పేరు ప్రతిష్టలు చిరస్థాయిగా నిలిచి పోయి వారి పట్ల మోజు తగ్గటం లేదట.

ఆ విధంగా మోజు తగ్గని నటులలో దిలీప్ కుమార్ ఒకరు. పాతవారికి అంతగా ప్రేక్షకాదరణ లేకపోయినప్పటికీ, సినిమాలెలా వున్నా దిలీప్ కుమార్ అంటే యువకులు యింకా పడిచస్తున్నారంటే ఆయన ప్రతిభ ఏపాటిదో ఊహించుకోవచ్చు.

ముసలి శకం అంతమై యువశకం ఆరంభమైందని, ముసలి హీరోలకు స్వస్తి చెప్పాలని ఆలోచన చేస్తున్నారట పరిశ్రమలోని కొంతమంది పెద్ద మనుషులు. ఇదేం పాడు ఆలోచనో మరి!



ర్యాలతో ముంచెత్తే ఆల్లాదేవి...సచిత్ర వారపత్రిక పాఠకుల

## ఫొటో వ్యాఖ్య – 15 పోటీ ఫలితాలు!



బహుమతి పొందిన వ్యాఖ్య:

**అవసరమైతే కాళ్ళు పట్టుకుంటాడు!**
**లేకపోతే జుట్టు పట్టుకుంటాడు**
**అవును అతడు – 'మగాడు' కదా మరి!!**

– జి. అశోక్ వెంకటి (మెట్‌పల్లి).

కాదు భార్యా విధేయుడు!
కాలిముల్లు తీస్తున్న మగాడు!!

– జి. వి. రాఘవేంద్రరావు (మచిలీపట్నం).

అబ్బే కాళ్ళు పట్టుకోవడం లేదు!
ముల్లు గుచ్చుకుంది అంటే చూస్తున్నా!!

– ఎ. హరిబాబు (గూడూరు)

"నిర్మాతగారూ! ఇంట్లో ఎలాగు తప్పట్లేదు.
షూటింగులో కూడా ఈ పనేనా!"

–ఎస్. టి. పి. రామకృష్ణ (భీమవరం).

లక్కీ పేర్లు:

ఎస్. శ్యామ్‌కుమార్‌రెడ్డి–కడప, డి. శ్రీనివాస్–మచిలీపట్నం, రవిచంద్ర కుమార్–విజయనగరం, వింజమూరి కృష్ణమూర్తి–వరంగల్, యు. జగన్నాథ రావు–అయినాపురం, ఎ. గనేష్– రాజంపేట, అల్లం శ్రీనివాసులు-పాలకొల్లు, డి. హేమలత–విజయవాడ, ఎ. వి. రవికుమార్–రాజమండ్రి, ఎ. సావిత్రి–రేపల్లె.

బాధపడతావు. మీ బావగారు నాకు మిగిల్చిన ఆస్తి, జ్ఞాపకార్థం అయిన ఆ యింటిని వీళ్ళు నాకు తెలియకుండా అమ్మేసారన్నయ్యా" అంది.

'ఔనమ్మా!' సాగర్, ప్రకాష్ నాకంతా చెప్పారు. అయినా నేనొకటి చెప్తాను విను. బావగారు ఈ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎంతోపేరు సంపాదించుకున్నారు. బావగారు ఉద్యోగం చేస్తున్నప్పుడు ఎంతమందికి ఉపాధి కల్పించారు? ఎంతమందికి ఎన్నివిధాల ఆర్థిక సహాయం చేసారు. చివరకు బావగారు ఆ యిల్లు తప్ప, మరేదీ మిగుల్చుకోలేకపోయారు. రత్నాల్లాంటి యిద్దరు బిడ్డలకు తండ్రి అయ్యారు. ఆయన చచ్చిపోయినా మన మధ్య చిరంజీవిగా మిగిలేవున్నారు. ఆయన్ని అనుక్షణం గుర్తుచేసుకుంటూ, ఆయన్నొక దేవుడిలా ఆరాధిస్తూ జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నవాళ్ళెందరో వున్నారు. అందుకు నీకు నిదర్శనం కావాలంటే చూపిస్తాను" అని బయటకు వెళ్ళి, ఒక అపరిచిత వ్యక్తితో తిరిగి లోపలకు ప్రవేశించాడు చంద్రశేఖరం.

"చూడమ్మా ఇతని పేరు రాజు! నిరుద్యోగంతో బాధపడుతూ, చచ్చిపోవడానికి ప్రయత్నించిన ఆఖరిక్షణంలో బావగారు ఈయన్ని రక్షించారు. అంతేకాదు, ఇతని కథ విని యితడొక చిన్న బడ్డీ పెట్టుకునేందుకు ఆర్థిక సహాయం కూడా చేసారు. ఆనాడు బావగారు చేసిన సహాయం వల్ల, ఈనాడు యితను బడ్డీ కొట్టు నుండి, బట్టల షాపు ఓనర్ కాగలిగాడు. ఈరోజు ప్రకాష్ కొడుక్కి నామకరణం అని పిలిస్తే వచ్చాడు" అని పరిచయం చేసాడు.

ఆ వ్యక్తి అనసూయకు చేతులు జోడించి "అమ్మా! చంద్రశేఖరంగారు చెప్పేదంతా అక్షరాలా నిజం. నేను ఈవేళ యిలా బ్రతుకుతున్నానంటే అంతా ఆ పరమేశ్వరరావుగారి దయాభిక్షే!"

ఆ క్షణంలో అనసూయ మనసు సంతోషంతో పొంగిపోయింది.

"ఇప్పుడు విన్నావమ్మా బావగారి గురించి. ఆయన సంపాదించిన యిల్లు నీకు దక్కలేదని విచారిస్తున్నావు. కానీ ఆయన సంపాదించిన కీర్తిప్రతిష్ఠల గురించి నీకు తెలియదు. ఏ మనిషి అయినా చచ్చిపోయినా పదిమంది మనసుల్లో నిలవగలిగినప్పుడే నమ్మా ఆ మనిషికి గుర్తింపు. అస్థిరమైన సిరిసంపదలు ఎప్పుడూ ఆ మనిషి గుర్తుగా నిలవలేవు. అక్కడ ప్రకాష్, సాగర్ నీకోసం ఎదురుచూస్తున్నారు. పదమ్మా" అన్నాడు చంద్రశేఖర్.

"అన్నయ్యా! నువ్వు వచ్చి నా కళ్ళ పొరలు తొలగించావు. నా బిడ్డలు రత్నాలు. అందుకే నన్ను బ్రతికించుకోవాలని తాపత్రయపడ్డారు. నేనే వాళ్ళని తప్పుగా అర్థంచేసుకున్నాను" అంది పశ్చాత్తాపం నిండిన స్వరంతో.

అనసూయ చంద్రశేఖర్ వెంట బారసాల జరుగుతున్న పందిట్లోకి నడిచింది.

అక్కడ నామకరణ మహోత్సవం జరుగుతోంది. పురోహితులు మంత్రాలు చదువుతున్నారు.

ప్రకాష్ బియ్యంలో "పరమేశ్వర్" అన్న అక్షరాలు వ్రాస్తుంటే అనసూయ కళ్ళల్లోంచి ఆనందబాష్పాలు జలజలా రాలాయి.

కోసం రాస్తున్న సీరియల్స్....త్వరలో అతిత్వరలో....